

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 4, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

వైవియు పిజి కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా ఆచార్య షావలిఖాన్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ , చీఫ్ సూపరింటిడెంట్ ఆఫ్ ఎక్స్ టర్నల్ ఎగ్జామినేషన్‌గా ఆచార్య పి.ఎస్ షావల్లి ఖాన్ ను నియమించారు. వృక్ష శాస్త్ర శాఖ ఆచార్యులుగా పని చేస్తున్న ఆచార్య షావలి ఖాన్ కు శనివారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ నియామకపు పత్రాన్ని అందచేశారు. ఈ స్థానంలో పనిచేస్తున్న ఆచార్య టి. శ్రీనివాస్ పదవీకాలం పూర్తి కావడంతో ఈ నియామకం చేపట్టినట్టు వెల్లడించారు. అలానే వైస్ ప్రిన్సిపల్ బాధ్యతలతో పాటు విశ్వవిద్యాలయ బాలుర, బాలికల వసతి గృహాల అదనపు చీఫ్ వార్డెన్ బాధ్యతలను చూడాలని నియామకపు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆచార్య టి.శ్రీనివాస్ తన పదవీకాల విజయవంతంగా పూర్తి చేశారంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహ‌ం రెడ్డికి దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. పురపాలిక పరిధిలోని మూడవ కౌన్సిల్ వార్డు సుందరయ్య నగర్‌లో శనివారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వార్డు కౌన్సిలర్ భాస్కర్‌లతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఆర్థిక ప్రయోజనం చేకూరుతోందని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహకరించాలని అభ్యర్థిం చారు. టీడీపీ నేతల బూటకపు హామీలతో ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిన రాజకీ యాలకు ముఖ్యమంత్రి జగన్ ఊపిరిపోశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయ కులకు ఘన స్వాగతం లభించింది. పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకోగా వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వజ్రా డేవిడ్, దండే రవిప్రకాశ్‌తో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో బిఎల్వోల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర -రాజంపేట: ఎన్నికల నిర్వహణలో బిఎల్‌వోల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను, నందలూరు మండలం ఎర్ర చెరువు పల్లె గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల నందు ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఉన్న బిఎల్‌ఓ లను ఎన్నికలకు సంబంధించిన వివిధ ఫారంల గురించి పలు ప్రశ్నలు అడిగారు. పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన సౌకర్యాలను పరిశీలించి, సౌకర్యాలలో ఎటువంటి లోపాలు ఉండకుండా చర్యలు తీసుకో వాలన్నారు. పోలింగ్ కేంద్రాల యొక్క మ్యాపులను పరిశీలించి ఆ మ్యాపుల ప్రకారం పోలింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని మండల సర్వేయర్లను మరియు మండల తాసిల్దార్లను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే బిఎల్‌ఓల పాత్ర ఎంతో ముఖ్యమని, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం రాజంపేట ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలోని వివిధ భాగాలను పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎం మెషిన్ల ద్వారా ఓటు వేసే విధానాన్ని ప్రజలకు తెలిపేందుకు ఏర్పాటు చేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని పరిశీలించి స్వయంగా ఓటు వేసి రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ తనిఖీ లో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట మండల తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, బిఎల్వోలు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి:కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ అధికారులకు ఆదేశించారు. శనివారం మార్నింగ్ విసిట్లో భాగంగా కడప నగరం నందు జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులలో భాగంగా అల్మాస్ పేట జంక్షన్, గోకుల్ జంక్షన్, కృష్ణ జంక్షన్, అన్నమయ్య జంక్షన్, దేవుని కడప రోడ్డు, మాసాపేట జంక్షన్, అంబేద్కర్ సర్కిల్ టు వై జంక్షన్, మరియు వై జంక్షన్ టు అప్సర సర్కిల్ డ్రైనేజీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అల్మాస్ పేట జంక్షన్ నిర్మాణ పనులలో భాగంగా జరుగుతున్నటువంటి పనులను పరిశీలిస్తూ జంక్షన్ యందు స్టోన్ కటింగ్ పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జంక్షన్ నందు ఫౌంటెన్ ఏర్పాటు కొరకు అవసర మగు మెటీరియల్స్ ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికా రులకు ఆదేశించారు. గోకుల్ జంక్షన్ వద్ద నిర్మిస్తున్నటువంటి పనులలో భాగంగా కింద భాగమునకు పెయింటింగ్ వేయించు విధంగా చర్యలు తీసుకోవాలని ఫౌంటెన్ యొక్క పనులను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా హార్టికల్చర్ విభాగ అధికారులకు సూచించారు. రాత్రివేళ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జంక్షన్ ముందు హైమాస్ వీధి దీపాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. చివరి దశలో ఉన్నటువంటి అన్నిటిని కూడా తక్షణమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా ల్సిందిగా ఆరనివిశాఖ అధికారులకు ఆదేశించారు. కృష్ణ సర్కిల్ మధ్య జరిగినటువంటి పనులలో భాగంగా స్టోన్ కటింగ్ పనులను ప్రారంభించిన విధంగా చర్యలు తీసుకోవాలని కల్వకు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు ఎటువంటి ఆటగాల గలకుండా పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు మరియు అక్కడి కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కృష్ణ సర్కిల్ వద్ద నుండి అన్నమయ్య జంక్షన్ వద్ద మధ్యలో ఉన్నటువంటి ఎంకరోజ్మెంట్లను తక్షణమే రిమూవ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. దేవుని కడప రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా డ్రైనేజీ పై స్లాబ్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని పనులను వేగవంతంగా చేయించే విధంగా చర్యలు తీసుకుంటూ మరికొందరి పని వాళ్ళను సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మాచుపల్లి జంక్షన్ వద్ద ఎలక్ట్రికల్ వర్క్ పనులను తక్షణమే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. మాసాపేట జంక్షన్ పనులలో భాగంగా పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి వై జంక్షన్ వరకు జరిగినటి పనులలో భాగంగా చివరి దశలో ఉన్నటువంటి పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిస్తూ డ్రైనేజీ మరియు రోడ్డు మధ్య గ్యాపులను తక్షణమే ఫీల్ చేయించు విధంగా చర్యలు తీసుకోవాలని విశాఖ అధికారులకు ఆదేశించారు. వీధి దీపాలన్నింటినీ కూడా ఒకే సామ్యానికి ఆన్ మరియు ఆఫ్ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వైజాగ్ షో నుండి అప్సరా సర్కిల్ వరకు నిర్మిస్తున్నట్టే డ్రైనేజీలలో భాగంగా లెవెల్ సాధారణంగా నీటి ప్రవాహము సజావుగా వేలుటకు తగిన ప్రణాళికలను తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. ఆ యొక్క ప్రాంతం నందు ఉన్నటువంటి శివాలయం వద్ద ఎలక్ట్రికల్ పోల్షిట్ చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. డ్రైనేజీ పనులను నాణ్యత లోపాలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటూ పనులను త్వరగా పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

తీవ్రమవుతున్న ఎండలు - ఇబ్బంది పడుతున్న రైతులు

విశాలాంధ్ర-పులివెందుల: సంక్రాంతి పండుగ అలా గడచిందోలేదో అప్పుడే ఎండలు తీవ్రమవుతున్నాయి. అధికమవుతున్న ఎండలకు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు ఎండలలో పాటు మరోవైపు ఉష్ణోగ్రతల క్రమక్రమంగా పెరుగుతుండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అవస్థలు పడుతున్నారు. ఉదయం 8గంటల నుంచే వేసవితాపం అల్లాడిస్తోంది. సాధారణంగా శివరాత్రి తర్వాత ఎండలు కూడా అధికమవడం సహజం. ఉగాది పండగ నుంచి ఎండాకాలం ప్రారంభమవుతుంది. ఈ దఫా నెల రోజులు మందస్తుగానే ఎండలు భగ్గుమంటున్నాయి. రబీ సీజన్ దిశగా రైతులు పలు రకాల పంటలు వేశారు. ఈ పంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపైనే ఉంది. ఈ క్రమంలో రైతులు క్షణంతీరికలేకుండా పొలంగట్ల వైపు పరుగులు తీస్తున్నారు. ఇదే సమయంలో ఎండ తీవ్రత ఎక్కువవుతుండటంతో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే ముమ్మందు వేసవిలో మరెంత తారెత్తిస్తాయోనన్న భయాందోళన ప్రజల్లో నెలకొంది. తీవ్రమైన ఎండలకు తిరిగే వారు డయేరియా వ్యాధి సోకే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. మండుటెండలకు సుదూర ప్రయాణాలు కూడా మానుకోవడం మంచిదనే అభిప్రాయం స్నేహితఅమృతహస్తం సేవా సమితి వంటి స్వచ్ఛంద సంస్థలు సలహాలు ఇస్తున్నాయి. ఒక వేళ తప్పని పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదనే అభిప్రాయం సేవా సమితి వెల్లడిస్తోంది. విపరీతమైన ఎండలకు కొబ్బరి నీరు, చల్లని మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. బహుశా చలి కూడా బాగా తగ్గిపోయి ఉక్కపోత ప్రభావం చూపిస్తోందని ప్రజలు కూడా చెబుతున్నారు. ఏది ఏమైనా తీవ్ర చండాలతప్పనకు ఏ ఒక్కరూ గురికాకుండా ఉండాలని ఆశిద్దాం.

డిఏస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేసిన సీఎం

టీడీపి యువనేత మల్లెల రవీంద్ర రెడ్డి

విశాలాంధ్ర -కడప: మెగా డిఎస్సీ అని చెప్పి తక్కువ పోస్టులలో మిని డిఎస్సీ తో యువతను సీఎం దగా చేస్తున్నారని మండల టీడీపీ యువ నేత మల్లెల రవీంద్ర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 25000 పోస్టులలో మెగా డిఎస్సీ విడుదల చేయాలని మినీ డిఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేయాలనీ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వస్తే ప్రతి యేటా మెగా డిఎస్సీ ఇస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు తర్వాత ఉసూరుమనిపించేలా 6100 పోస్టుల తో నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. తక్కువ పోస్టులలో డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ళ అప్రెంటిషిప్ విధానాన్ని తీసుకోరావడం ఎమిటని ప్రశ్నించారు. ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటి విధానాన్ని తీసుకోరావడం సరికాదని హెచ్చరించారు. 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమని నాలుగు సంవత్సరాల నుంచి 10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూడటం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించాలని ఇది దగా డీఎస్సీ అని విమర్శించారు. మెగా డీఎస్సీ కోసం ఆందోళనలు టీడీపీ తరుపున కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఆలోచించాలని రాబోయేది యేది ఎన్నికల కాలం అని డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని లేకుంటే ఎన్నికలలో తమ ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన రీతిలో ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి నిరుద్యోగ యువత సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

క్రీడాదుస్తుల బహూకరణ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు కీ.శే.మడితాటి సుధాకర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు మడితాటి శ్రీనివాసులురెడ్డి (కోడి శీను) క్రీడాకారిణులకు 25 జతల క్రీడాదుస్తులు బహూకరించారు. దాతృత్వం గొప్ప విషయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సైరాబాను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సైరా భాను, 13 వార్డు కౌన్సిలర్ ఫయాజ్, అన్నమయ్య జిల్లా యూటీఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జాబీర్, అన్నమయ్య జిల్లా వ్యాయామఉపాధ్యా య సంఘ ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, పీడీలు లలితమ్మ, గోపాల్, నరసరాజు, కోచ్ లు షఫీ, రవీంద్ర లు పాల్గొన్నారు.

తాగునీటి అవసరాల కోసం
నీటిని నిల్వ చేయకపోతే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల ప్రజలతో పాటు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల తాగునీటి అవసరాల కోసం బ్రహ్మంసాగర్లో ఉన్న నీటిని నిలువ చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి అన్నారు. బ్రహ్మంసాగర్‌లో నీటిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మంసాగర్ నీటిని త్రాగునీటి అవసరాలు తీరిన తర్వాతనే ఇతర అవసరాల కోసం నీటిని తరలించాలని ప్రస్తుతం బ్రహ్మంసాగర్‌లో మూడు టీఎంసీలకు తక్కువగానే నీళ్లు ఉన్నాయని, ఆ నీటిని ప్రజల కోసం నిల్వ చేయాలని, నిల్వ చేయకపోతే రాబోవు వేసవికాలంలో ప్రజలు దాహంతో అల్లాడిపోతారన్నారు. ప్రస్తుతం గత మూడు రోజులుగా బి.మఠం మండల ప్రజలకు సురక్షిత నీరు అందకా ప్రజలు అల్లాడుతేన్నారని ఇప్పటికైన అధికారులు స్పందించి రాష్ట్రసాయి అధికారుల దృష్టికి తీసుకెల్లి త్రాగునీటి సమస్యను తీర్చాలన్నారు. లేనిపక్షంలో బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో త్రాగునీటి అవసరాల కోసం భారీ ఉద్యమం చేపడతామని అన్నారు.

తెదేపాలో 40 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని ఏరువాక గంగమ్మ ఆలయంవీధి, కటికబజారుకు చెందిన సుమారు 40 కుటుంబాలు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి వీరికి పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాతవారితో పాటు నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. జరగనున్న ఎన్నికల్లో తెదేపా విజయం కోసం శ్రమించాలని వారికి సూచించారు. పార్టీలో చేరినవారు మదూర్ బాష, షామీర్‌బాష, అల్లాబాష, షేక్ షావల్లి, షాహీద్, ఫక్రుద్దీన్, ఖాదర్‌బాష, హుసేన్‌బాష, సలీం, సుభాన్, కావల్లి, మాబాష, బాబు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జగదీష్, బాదుల్లాతో పాటు మునిస్వామి, సుబ్బయ్య, ఓబయ్య, ఓబులేసు, పవన్ తదితర కుటుంబాలు ఉన్నాయి.

అభివృద్ధి నిరోధకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు నాగోతు రమేష్‌నాయుడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అభివృద్ధి నిరోధకుడుగా మారారని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు నాగోతు రమేష్‌నాయుడు అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండలంలోని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు బీజేపీ కార్యాలయంలో ప్రతి విలేకరికి దుస్తులు (ప్యాంట్, షర్ట్) పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగకు రాలేకపోయినందున ఈరోజు దాదాపు 20 మంది మండల విలేకరులకు ఈ విలువైన దుస్తులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వ్యవస్థలను నాశనం చేశారని పోలీసింగ్, ఇసుక, మట్టి, మద్యం, భూ మాఫియా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని దుయ్యపట్టారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మనం తిరిగి ఎన్నుకుంటే మన ఒంటిపై బట్టలు కూడా ఉండవని ఆయన జోష్యంచెప్పారు. అందుకు ఉదాహరణ వైఎస్ వివేకాను చంపితే ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని వైఎస్ షర్మిలను ఘోరంగా తిడితే ఇంతవరకు స్పందన లేదని ఆయన దుయ్యపట్టారు. ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా అని ప్రశ్నించారు. యువతను తప్పుదోవ పట్టించేందుకు డీఎస్సీ ప్రకటించారని ఐదేళ్లలో చేయని సీఎం వైఎస్ జగన్ ఎన్నికల సమయంలో డీఎస్సీప్రకటించడం దుర్మార్గమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి టికెట్ కావాలని అసెంబ్లీకి గానీ ఎంపీకి గానీ దిక్కులేదని దేశంలో ఇలాంటి దుర్మార్గపు ముఖ్యమంత్రిని ఎప్పుడు చూడలేదని దుయ్యపట్టారు. రాజంపేట అన్నమయ్య డ్యాం తెగిపోతే ఇసుక కోసం వైసీపీ కార్యకర్తలు టిప్పర్ల కోసం 40 మందిని చంపిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని దుయ్యపట్టారు. డ్యాంకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా వైఎస్ జగన్ కేటాయించలేదని కడప జిల్లావాసి అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాజంపేట జిల్లా లేకుండా చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా పార్లమెంటు కేంద్రాన్ని జిల్లా కేంద్రం చేస్తారని జగన్‌మోహన్‌రెడ్డి గతంలో చెప్పిన హామీ తుంగలో తొక్కి నీళ్లు లేని రాయచోటికి ఇవ్వడం ఎడారి ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేయడం దుర్మార్గమని ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరం లేదని దుయ్యపట్టారు. అందరి నెత్తిపై చెయ్యి తిప్పి ముద్దులు పెట్టి ఈరోజు మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మద్యాన్ని పశువుల ఆసుపత్రిలో అమ్ముతున్న పిదుదుల మందును పశువుల ఆసుపత్రికి ఇవ్వకుండా ఆబ్కారీ శాఖకు ఇచ్చి ప్రజలను చంపుతున్న ఘనత జగన్‌కేదక్కుతుందని ఆరోపించారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరలా ఎన్నుకుంటే మనం జీవచ్ఛవ్వాల్లా మిగులుతామని రాష్ట్రం సర్వనాశనం అవుతుందని అవగాహన లేని ముఖ్యమంత్రి మనకు అవసరం లేదని దుయ్యపట్టారు.

వైసిపి సర్పంచ్ టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని పుత్తనవారిపల్లి గ్రామపంచాయితీ వైసిపి సర్పంచ్ జంగం సుబ్రమణ్యం శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అధ్వర్యంలో టిడిపి చేరారు. వైసిపి నుండి టిడిపి లో చేరిన జంగం సుబ్రమణ్యం కు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులెల రమేష్ బాబు, కమతం నాగరాజ, పుల్లంపేట టిడిపి మండల అధ్యక్షులు అరే సుధాకర్, కాకర్ల చంద్రశేఖర్, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథనాయుడు మాట్లాడుతూ టిడిపి సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలకు, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విలువలతో కూడిన విద్యను బోధించాలి

-పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని మన్నూరు హై స్కూల్ నందు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా మరియు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు ఆర్థిక సహకారంతో పాఠశాలకు మైక్ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిమళ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విలువలతో కూడిన విద్యను బోధించాలని చిన్న వయసులోనే విద్యార్థులు తరగతి నాలుగు గోడల మధ్యలోనే తమ భవిష్యత్తు నిర్ణయించబడుతుందని కావున విద్యార్థులందరూ కూడా తమ జీవితంలో ఏ స్థాయిలో ఉండాలో ఇప్పుడే నిర్ణయించుకుని దానికి తగ్గట్టు కృషి చేయాలని ప్రతి ఒక్కరు కూడా తల్లి తండ్రి గురువు దైవం అనే సూత్రాన్ని పాటించిన వారందరూ కూడా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిమళ మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా గారు మానవతా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మరియు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేణుగోపాల్ నాయుడు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

అద్వానీకి భారతరత్న- బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీలో రాజకీయ కురువృద్ధుడు అయోధ్య రథయాత్రకు సారథ్యం వహించి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రథయాత్ర చేసిన రామ భక్తుడు మాజీ ఉప ప్రధానమంత్రి మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ లాల్ కృష్ణ అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించినందుకు బిజెపి కార్యాలయం దగ్గర మార్కెట్ సముదాయం నందు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అద్వానీ గారికి భారతరత్న వచ్చిందే అంటే కార్యకర్తలు అందరికి కూడా వచ్చినంత సంతోషంగా సంబరాలు చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఎందుకంటే పార్టీ రెండు స్థానాలు నుంచి ఈరోజు 303 స్థానాలకు ఎదిగిందంటే దాని వెనక ఎంతో కృషి పట్టుదల అలుపెరగకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి భారతదేశం మొత్తం రథయాత్ర పేరుతో మరియు సమస్యల పేరుతో తిరిగిన ఏకైక వ్యక్తి అద్వానీకారని అలాగే వారు భారత దేశ ఉప ప్రధానిగా ఉన్నప్పుడు పోఖ్రాన్‌లో అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచాన్ని నివ్వెరపరిచేలాగా భారతదేశ జెండాను రెపరెపలాడించే చేసిన ఘనత కూడా లాల్ కృష్ణ అద్వానీ గారికి దక్కుతుందని వారన్నారు. అలాగే వారు విలువల మేరునగధీరుడు...జాతిని జాగృతం చేసిన అభినవ పార్థుడు...జాతీయ యవనికపై తల పండిన రాజకీయ యోధుడు...అయోధ్య ఉద్యమ రథసారథి...హిందూ సమాజ సంఘటిత వారధి...నాలాంటి కార్యకర్తలెందరినో నడిపించిన మార్గదర్శి, మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ గారికి భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపగల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జే కే నాగరాజు పట్టణ ఉపాధ్యక్షులు పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాయుడు శాస్త్రి మహిళా మోర్చా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత రహదారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటిని ప్రమాద రహిత రహదారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రవాణా శాఖ, పోలీసు శాఖ పని చేస్తుందని అర్బన్ సి ఐ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ సి ఐ మహబూబ్ బాష, మోటారు వాహనాల తనిఖీ అధికారి అనిల్ కుమార్‌లు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ ఆదేశాల మేరకు గత నెల జనవరి 20 నుండి 19 వరకు 35 వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగా రాయచోటి మోటారు వాహనాల తనిఖీ అధికారి అనిల్ కుమార్ అధ్వర్యంలో చెక్ పోస్ట్ శివనంది సర్కిల్ నుండి ద్విచక్ర వాహనదరులతో బారిగా అవగాహనా ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలిలో అర్బన్ సి ఐ సుధాకర్ రెడ్డి,ట్రాఫిక్ సి ఐ మహబూబ్ బాష లు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ ర్యాలి చెక్ పోస్ట్ శివనంది సర్కిల్ నుండి యస్ యాన్ కాలని మీదగా నేతాజీ కూడలి వరకు కొనసాగించారు.

చిన్నమండెం ఎంపిడిఓగా రామకృష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర-రాయచోటి: త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా జనిగిన బదిలీలలో అనంతపురం జిల్లానుండి బదిలీ పై వచ్చిన బి.రామకృష్ణ శనివారం చిన్నమండెం ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ నిబందల ను అనుసరించి బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయ కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 800మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల ఆకలి తీరడం కోసం రుచికరమైన భోజనాన్ని అందిస్తున్న చల్లా రాజగోపాల్‌ను పలువురు అభినందించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సేమియా పాయసం, పప్పు, అన్నం, పెరుగన్నంను అందించారు. ఈ కార్యక్రమంలో చల్లా రాజగోపాల్ మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

ఈశ్వరిదేవి హుండీల లెక్కింపు
ఆదాయం రూ.4లక్షల 60వేల 829

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జగన్నాథ ఈశ్వరిదేవి ఆలయం నందు భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా 6నెలలు 5హుండీలను లెక్కించగా రూ.4లక్షల 60వేల 829 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం భక్తుల మధ్య ఆలయ మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమార్ స్వామి, ఇన్స్‌పెక్టర్ శివయ్య ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే యువతకు పెద్దపీట-ఎన్నికల వేళ మోసం చేయడానికే డీఎస్సీ

ఒక్క అవకాశం పేరుతో మోసం -తెదేపా ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ ఫైర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : యువతీ యువకుల భవిష్యత్‌కు తెదేపా పెద్దపీట వేస్తుందని, వివిధ రంగాల్లో వారికి ఉపాధి కల్పనకు చంద్రబాబు మంచి సంకేతాలు ఇస్తారని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు.పురపాలిక పరిధిలోని ఏరువాక గంగమ్మ ఆలయం ప్రాంతంలో పార్టీ శ్రేణులతో కలిసి భూపేష్ బాబుషూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎంగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా తనను అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల నేపథ్యంలో నిరుద్యోగ యువతను మరోసారి మోసం చేయడానికే డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 1,88,162 ఉపాధ్యాయ పోస్టులు ఉంటే అందులో 1,69,642 మంది పనిచేస్తున్నారని ఇంకా ఖాళీగా ఉన్న పోస్టులతో పాటు ఆదర్శ, గురుకులం, సాంఘీక సంక్షేమ, బీసీ గురుకులాల్లో సుమారు 28వేల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. కేవలం 6200 పోస్టులతో సరిపెట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. అమ్మఒడి పథకాన్ని అపహాస్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాలకు వెళ్లే ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమంది పిల్లలకు ఇస్తానన్న అమ్మఒడిని ఒక్కరికి ఇస్తూ అర్థఒడి పథకంగా మార్చి అపహాస్యం చేశారని దుయ్యబట్టారు. యువతకు ఉపాధి చూపకుండా మోసం చేశారని ఎన్నికలకు ముందు ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ సందర్బంగా భూపేష్ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు తెదేపా అధికారంలోకి రాగానే చేకూరు ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు నాయకులకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా భూపేష్ శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల, పట్టణ బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, ఎస్.సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు కె.శ్రీనివాసులరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు వడ్డెమాను వెంకటశివారెడ్డి, జనసేన మండల కన్వీనర్ జగదీష్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కుట్రలను తిప్పి కొట్టాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందకుండా ఉండేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించి తిప్పి కొట్టాలని ఉపముఖ్య మంత్రి అంజాద్ బాషా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మేయర్ సురేష్ బాబు , సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్ వై సీపీ నాయకులు అన్నారు. శనివారం కడప నగరంలోని అపూర్వ కళ్యాణ మండపం నందు సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు వచ్చే ఎన్నికలు మనం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయాలనుకునే టీడీపీ కుట్రలకు,మన సంక్షేమ ప్రభుత్వానికి మధ్య జరిగే యుద్ధం వచ్చే రెండు నెలలు మనందరికి యుద్ధమే పెత్తందారులకు, పేద వారికి మధ్య జరిగే యుద్ధంలో పేదవారిని గెలిపించడానికి సిద్ధంగా ఉందాం అన్నారు. జగనన్న పొత్తుల్ని నమ్ముకోలేదు, జిత్తుల్ని నమ్ముకోలేదు నమ్ముకున్నది మాత్రం అల్లాహ్ ను,దేవుడిని,మనల్ని మాత్రమే నమ్ముకున్నారు అని తెలిపారు. మన ప్రభుత్వంలో జగనన్న గారు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆపటానికి టీడీపీ,జనసేనలు కుట్ర పడుతున్నాయన్నారు. రెండునెలల్లో జరగబోయే ఎన్నికలు మంచికి, చెడుకు జరుగుతున్న యుద్ధమన్నారు. పేదలకు పెత్తందారులకు జరుగుతున్న ఈ యుద్ధంలో ప్రజలను గెలిపించటానికి, జగనన్న ను మరలా సీఎం చేయటానికి మనమంతా సిద్ధంగా ఉండాలన్నారు. జగనన్నకు, మనకు, మన వైసీపీ పార్టీకి కుట్రలు చేయటం గాని,అపద్ధం చెప్పటం గాని తెలియదన్నారు. జగనన్న పొత్తులని గాని, జిత్తులని గాని నమ్ముకోలేదన్నారు. నమ్ముకున్నది మాత్రం ప్రజలను,మనల్ని మాత్రమే నమ్ముకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సిద్ధంగా ఉండి వైయస్ఆర్ సీపీ కి 175 స్థానాలకు 175 గెలిపించి జగనన్నకు కానుకగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్లు,చైర్మన్లు,డిప్యూటీ మేయర్లు, జిల్లా మరియు అనుబంధ విభాగాల నాయకులు,గౌరవ మహిళా నాయకురాలులు, గౌరవ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ రిటైల్ మేళాకి విశేష స్పందన

విశాలాంధ్ర- కడప రూరల్: కెనరా బ్యాంక్ రిటైల్ మేళా కెనరా బ్యాంకు సెవెన్ రోడ్ సర్కిల్ వద్ద నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథి గా హాజరైన రీజనల్ మేనేజర్ మురలి మోహన్ సార్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ లో అతి తక్కువ మరియు ఆకర్షణీయ మైన వడ్డీ రేట్ లకు హౌసింగ్ లోన్స్ అందిస్తుంది అన్నారు. ప్రాసెసింగ్ మరియు డాక్యుమెంటేషన్ చార్జెస్ లో రాయితీ లు మార్చ్ 31 వరకు పొడిగించడం జరిగింది అన్నారు. కావున ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజనల్ ఝుఖుఖ్రవతీం% అవినాష్,రాజశేఖర్, శ్రీకాంత్, పెరుమాల్, బ్యాంక్ సిబ్బంది సంపత్ కుమార్, నందిని, అశ్విన్, శ్రీనివాసులు రెడ్డి,ప్రవీణ్, మరియు వెహికల్ డీలర్స్, రియల్ ఎస్టేట్ బిల్డర్స్,పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో చోరీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఆర్ట్స్ కాలేజి రోడ్డులోని ఓ ఇంటిలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న సంజీవ దైవ కార్య నిమిత్తం ఆళ్లగడ్డకు వెళ్లాడని, ఎవరు లేని సమయంలో దుండగులు తాళాలు పగులగొట్టి బీరువాలోని 2తులాల బంగారం, రూ.40వేలు డబ్బులు చోరీ అయినట్లు తెలిపారు. శనివారం ఉదయం వాకిలి తెరిచి ఉండటాన్ని గమనించిన చుట్టుప్రక్కల వారు సంజీవకు సమాచారం అందించారు. అనంతరం ఆయన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టెక్ వేవ్ సాంకేతిక ప్రదర్శన కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర -కమలాపురం : నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఆ కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం ఆధ్వర్యంలో టెక్ వేవ్-2024 సాంకేతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా ప్రదర్శన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శన కార్యక్రమానికి విశిష్ట స్పందన లభించింది పరిసరాల ప్రాంతాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శనను సందర్శించారు. పాలిటెక్నికల్ విద్యపై విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

గ్రామీణ బ్యాంక్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఆంధ్ర బ్యాంకు మేనేజర్ వెంకటేశ సేవలు అభినంద నీయమని మానవతా కేంద్ర కమిటీ డైరెక్టర్. వై . ప్రసాద్ యాదవ్,ఏ. స్ బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు శనివారం స్థానిక ఆంధ్ర గ్రామీణ ప్రగతి బ్యాంకులు పనిచేస్తున్న మేనేజర్ వెంకటేశు నెల్లూరు చీఫ్ మేనేజర్ గా బదిలీపై వెళ్తున్న మేనేజర్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇక్కడ జాయిన్ అయినప్పటినుండి బ్యాంక్ అభివృద్ధి కి చాలా కృషి చేసారని ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించారాని ఖాతాదారులకు రైతు రుణాలు డాక్టర్ రుణాలు గోల్డ్ రుణాలు ఎన్నో అందించి బ్యాంకిని అభివృద్ధి బాటలో నడిపించారని కొనియాడారు ఈకార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చంద్రమౌళి క్యాషియర్ దేవానంద్ సిబ్బంది సాయి రెడ్డి మానవతా జిల్లా కార్యదర్శి ఏ.శివయ్య, జోనల్ కన్వీనర్,ఇ.వి కృష్ణ చైతన్యరెడ్డి,జిల్లా సభ్యులు రామాంజనేయులు ,అధ్య క్షులు రమణారావు,కోశాధికారి పి . రవి కుమార్, విశ్వ భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రఘునాథరాజు రవి గంగరాజు దొరబాబు బాషా ఏలియా వెంకట రమణ,ధను,బ్యాంక్ సిబ్బందిదేవేంద్ర, సాయి పాల్గొన్నారు.

గాలివీడు ఎంపిడిఓగా శ్రీనువాసులు బాధ్యతలు

విశాలాంధ్ర-గాలివీడు: నూతన ఎంపిడిఓగా పి.డి శ్రీనువాసులు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా తనకల్లు మండలం నుండి బదిలీపై వచ్చి గాలివీడు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపిడీవోకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల సమస్యలు తమ దృష్టికి వస్తే సత్వరమే పరిష్కరిస్తానన్నారు.

6న అసెంబ్లీ ముట్టడి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీ పంచాయితీ సంఘం సర్పంచులు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదిన నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో సర్పంచులు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ పంచాయతీ రాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి తెలిపారు.కడప నగరంలోని వైఎస్సార్ స్మారక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో నిధుల సమస్యల కారణంగా ప్రజాప్రతినిధులతోపాటు గ్రామీణప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంచాయతీరాజ్ వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని. ఆయన కేంద్ర నిధులను కూడా దారి మళ్ళించారని ఆరోపించారు. ఇప్పటివరకు ఎలాంటి నిధులను విడుదల చేయకపోగా తమ నిధులను పక్కదారి పట్టించడం తగదన్నారు. 15వ గ్రాంట్ కింద కొంత నిధులను కేటాయించినప్పటికీ అందుకు సంబంధించి అనేక నిబంధనలను పెట్టడం దారుణమన్నారు. ఈ క్రమలో చేపట్టే చలో అసెంబ్లీ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ ప్రతినిధులు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సర్పంచుల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సర్పంచి ఎల్లారెడ్డి సర్పంచ్ లు పాల్గొన్నారు.

27 మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల టౌన్ దగ్గర సీతారామపురం క్రాస్ రోడ్డు వద్ద టేకూరుపేటకు చెందిన గుజ్జుల వెంకటేశ్వర్లు, నారాయణ అను వ్యక్తుల నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా అమ్ముతున్న 27 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వి.మల్లికార్జునరెడ్డి విలేకరులకు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ అక్రమమద్యం విక్రయించడం చట్టప్రకారం నేరమన్నారు. ఎవరైనా అక్రమమద్యం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

చంద్రబాబు కంపెనీలు తెస్తే.. జగన్ రెడ్డి గంజాయిని తీసుకువచ్చారు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు గారు కంపెనీలు తీసుకొస్తే జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రానికి గంజాయిని తీసుకొచ్చారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో పలు రాష్ట్రాలలో గంజాయి పట్టుపడితే దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అని తెలిపారు అధికార వైకాపా నాయకుల కనుసన్నల్లో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతుందని గంజాయి మత్తులో యువత పడి జీవనం నాశనం చేసుకుంటున్నారని దీనికి కారణం వైసిపి నాయకులు అని తెలిపారు. ఈ గంజాయి స్మగ్లింగ్ లో పోలీసులను కూడా తమ వైపుకు తిప్పుకొని విచ్చలవిడిగా స్మగ్లింగ్ చేస్తున్నారని తెలిపారు రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ ఖాకీలను కూడా ప్రైవేటు ఫ్యాక్టరీగా వాడటంతో వారికి నేరాలు అలవాటైపోయిందన్నారు గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ మూడవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితి వెల్లడిస్తుందని చెప్పారు గంజాయి స్మగ్లింగ్ డబ్బంతా తాడేపల్లి ఖజానాకు వెళుతుందని తీవ్రంగా దుయ్యబట్టారు పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే నేడు మన ఆంధ్రప్రదేశ్ వైకాపా పాలనలో స్మగ్లింగ్లో ముందు వరుసలో నిలవడం సిగ్గుచేటు అని తెలిపారు తాడేపల్లి నివాసానికి సమీపంలో అందురాలిపై మానభంగం చేస్తే కూడా ఇంతవరకు దోషులను పట్టించుకోలేదంటే ఇంతటి దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి ఎక్కడైనా ఉన్నాడా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్గా మార్చిన ముఖ్యమంత్రి చరిత్ర పుటలలో నిలిచిపోతారన్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరం లేదని కేవలం తన సైకో బ్యాచ్ ద్వారా తాడేపల్లి ఖజానా నింపుకుంటే సరిపోతుందని మన స్తోత్రం కలిగిన నాయకుడు జగన్ రెడ్డి అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కలయికతో175 సీట్లకు గాను 165 సీట్లలో టిడిపి జనసేన విజయ దంకా మోగిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అమీర్జాన్ చిన్నమండెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లు ప్రచార కార్యదర్శి రఫీ ప్రొఫెషనల్ వింగ్ రాయచోటి సోషల్ మీడియా నాయకులు సయ్యద్ కార్యదర్శి ఫైరోస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రజల వద్దకే పాలన కొనసాగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం ద్వారా ప్రతి సచివాలయంలో అన్ని శాఖల అధికారులు ఉండే విధంగా ఆ పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యలపైన ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేందుకు సచివాలయాలను ఏర్పాటుచేశారని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సోమిరెడ్డిపల్లె సచివాలయం-2 పరిధిలోని గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలోనె అధికారులను సచివాలయం ద్వారా ఏర్పాటుచేసి అన్ని శాఖల అధికారులు వాలంటీర్ల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం తేవాలనే లక్ష్యంతోనే సచివాలయాలను ఏర్పాటుచేయడం జరిగిందని, గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెల్లాలన్న చుట్టు ప్రక్కల 60కిలోమీటర్ల నుండి మండల కార్యాలకోసం వచ్చేవారని, ఇప్పుడు గ్రామాలలోనే సచివాలయాలను ఏర్పాటుచేసిన ఘనత తమ ప్రభుత్వందే అన్నారు. నేను ఉన్నాను నేను విన్నాను అనే లక్ష్యంతోనే పాదయాత్ర మొదలు పెట్టి పేదల కష్టాలను చూసి మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు, విద్యార్థులకు విద్య, వైద్యంకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రైతులకు పంట భీమా నుండి ఎరువుల వరకు సచివాలయం అధికారుల నుండే కొనసాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీ ద్వారా వారికి నచ్చినవారికే పథకాలు అందించేవారని వైసీపీ ప్రభుత్వం కుల,మతాలకు పార్టీలకు అతీతంగా సచివాలయం సిబ్బందితోనే పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అందుబాటులోనే ఉండి ఉదయం 6గంటలకే గ్రామాల్లోకి వచ్చి పెన్షన్ అందిస్తున్నారన్నారు. పశువులకు ఉచితంగా అంబులెన్స్‌తో పాటు ప్రజలకు 108, 104వాహనాలు కూడ ఏర్పాటుచేశారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వైకాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సచివాలయం స్థలం దాతలు పోచంరెడ్డి సుబ్బిరెడ్డి వారిని అభినందించారు. కాంట్రాక్టర్ ఎల్లటూరు శివారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు మేకలరత్నకుమార్ యాదవ్, మండల కన్వీనర్ రాజానాయుడు, సోమిరెడ్డిపల్లె సహకార సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎల్లటూరు ఈశ్వర్‌రెడ్డి, మనోహర్ఆచారి, సర్పంచ్‌లు, మన్యం శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

హిందీ ఒలంపియాడ్
ప్రతిభను చాటిన డిఏవి భారతీ విద్యార్థులు

విశాలాంధ్ర - కమలాపురం : గత సంవత్సరంలో అక్టోబర్ నెలలో స్వామి వివేకానంద ఎడ్యుకేషన్ మరియు రీసెర్చ్ కేంద్రం ముంబాయి వారి ద్వారా నిర్వహించబడిన హిందీ ఒలంపియాడ్ వ్రాత పరీక్షలో. డి ఏ.వి భారతి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్ ఎస్ కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన ఓ ప్రకటన తెలియజేస్తూ మూడో తరగతికి చెందిన ఎస్ బురిషికేశవరెడ్డి నాలుగో తరగతికి చెందిన పీ గురు రోహిత్ రెడ్డి ఆరో తరగతి చెందిన విద్యార్థిని రేణుక ప్రహర్ష స్వర్ణ పథకాలతో పాటు ప్రశంసా పత్రాలను సంభాషణ పుస్తకాలు సాధించి తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు. హిందీ ఒలంపియాడ్ వ్రాత పరీక్షలో 75 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారన్నారు ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బిసి సిపి ఎల్ చీఫ్ మేనేజర్ హెచ్ ఆర్ గోపాల్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కిషోర్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం చిన్న బాకరాపురం, మూడిండ్లపల్లె,రామ్ సాయినగర్ గ్రామాలలో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ మహాశక్తి పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించిన మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటింటికీ వెళ్లి అక్కచెల్లెమ్మలను, ప్రజలను కలిసి బాబు ప్రకటించిన మ్యాని పోస్ట్ లోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినది. మహాశక్తి పథకంలో భాగంగా కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లాలో ఆర్టీసిలో ఉచిత ప్రయాణం,చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు, నిరుద్యోగ భృతి 3 వేలు, మహిళకు నెలకు 15 వందలు, రైతులకు సంవత్సరానికి 20 వేలు తదితర పథకాలను పుట్టా సుధాకర్ యాదవ్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్రా, మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, కె.సంజీవరెడ్డి, రాంబాబు, కాంతారావు, రాఘవేంద్ర, వెంకట సుబ్బారెడ్డి తో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవింగ్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం డ్రైవింగ్ విధానాలపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు సురేష్‌రెడ్డి ఆధ్వ ర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. 35వ జాతీయ భద్రతా మాసోత్సవాలను పురస్కరిం చుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాల నివారణ మన చేతుల్లోనే ఉందన్నారు. మద్యం సేవించి లేదా సెల్‌ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అదే విధంగా అధికలోడు చట్టరీత్యా నేరమన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా శిరస్త్రాణం (హెల్మెట్)ను ధరించడం వల్ల కూడా రక్షణ పొందవచ్చునన్నారు. త్రిబుల్ రైడింగ్, అధిక లోడు ఇవన్నీ చట్టవ్యతిరేకమన్నారు. ప్రజల ప్రాణాలు దృష్టిలో ఉంచుకుని వారిలో చైతన్యం నింపేందుకు ఈ అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

రెవెన్యూ సిబ్బందికి రక్షణ కల్పించాలని నిరసన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందికి రక్షణ కల్పించాలని శనివారం ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్ డి.అమరేశ్వరి,ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిటి మానస, ఎలక్షన్ డిటి ఎ.శిద్దేశ్వరరావు, ఎన్ఫోర్స్మెంట్ డీటీ రెడ్డి ప్రసాద్,మండల సర్వేయర్ కర్నాటి.సుధర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాయివెంకటరాఘవేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్లు రుత్విక్ కుమార్, కిరణ్ కుమార్,విఆర్ఓ లు నిరంజన్,చాన్ భాష, శంకరయ్య, ఆఫీస్ స్టాఫ్ తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో దుండగులు తహశీల్దార్ నివాసంలోకి వెళ్లి తహశీల్దార్ రమణయ్యను అతి కిరాతకంగా హత్య చేయడం దారుణం అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తహశీల్దారు కుటుంబానికి రక్షణ కల్పించి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులకే రక్షణ లేనప్పుడు ఇక సామాన్య ప్రజలకు ఎక్కడ రక్షణ ఉంటుందని ప్రశ్నించారు.

చమర్తి ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారి ఆదేశానుసారం కుష్టు వ్యాధిగ్రస్తులకు భోజనంతో పాటు మహిళలు మరియు పురుషులకి బట్టలను టిడిపి సీనియర్ నాయకులు మంచాల కోటయ్య నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బానరసయ్య నాయుడు, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు,జి.వి సుబ్బరాజు,యువ నాయకులు పరుశురాం నాయుడు, సూర్యానారాయణ రాజు,నాగేంద్ర తులసి, కొమ్మివారి పల్లె శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ నేత సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -వేంపల్లె: వేంపల్లెలో టీడీపీ నేత డాక్టర్ డివి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మున్ముందు ఇలాంటి బర్త్‌డేలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామమునిరెడ్డి, జయచంద్రారెడ్డి, ఎస్వి రమణ, రామగంగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, యుగంధర్, పిపి చెంద్రాయుడు, గంగాధర్‌రెడ్డి, చంద్రారెడ్డి, తెలంగాణవలి, నిమ్మకాయల దర్బార్, రమేష్, జనసేనపార్టీ నుంచి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో న్యాయస్థానంపై గౌరవం లేదు: బిజెపి

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ పాలనలో అటు అధికారులకు ఇటు అధికారపార్టీ నాయకులకు న్యాయస్థానంపై గౌరవం లేకుండా పోయిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణంరెడ్డి విమర్శించారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో రహదారుల విస్తరణ నేపథ్యంలో పలుప్రాంతాలల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులల అడుగులకు ఒత్తుతూ కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న వాటిని కనసం నోటీసులు కూడా ఇవ్వకుండా అధికారులు కూల్చివేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం ఎంత వరకు సబబమని ఆయన ప్రశ్నించారు. ఇదేమిటని ప్రశ్నిస్తే పగులగొడట్టం ఆశ్వర్యంగా ఉందన్నారు. కోర్టులో వ్యాజ్యం నగుస్తున్న ఒక దాన్ని వారం రోజుల క్రితం నీటీస్ కూడా ఇవ్వకుండా కూల్చివేయడం దారుణమన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు వరకు గడువు ఉన్నా అధికారపార్టీ నాయకులు మెప్పు పొందేందుకు అధికారులు ఇలా కూల్చివేయడం అన్యాయమన్నారు. దీని వల్ల తమ నాయకుడు గాలి హరిప్రసాద్‌కు సుమారు రూ.2లక్షల నష్టం జరిగి ఉంటుందని ఆయన అంచనా వేశారు. ఇందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన అధికారులను ప్రశ్నించారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో అధికారపార్టీకి చెందిన నాయకుల అక్రమాలు ఉన్నాయని, వాటివైపు అధికారులు కన్నెత్తి చూడకపోవంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. వాటిపై కూడా ఇదే తరహాలో చర్యలు తీసుకునే దమ్ము, ధైర్యం ఉందా అంటూ ఆయన సవాల్ విసిరారు. కోర్టులో ఉన్న వాటికి రక్షణలేకపోతే ఈ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు రక్షణ ఉందా అని ప్రశ్నించారు. ఇటువంటి విషయాలల్లో సమతుల్యత పాటించి చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ, బిజెవైఎమ్ మునుగల చంద్ర, కిరణ్‌కుమార్‌రెడ్డి, అంజి, రంజిత్, హరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు....దగా డిఎస్సి

డీఎస్సీ పేరుతో జగన్ రెడ్డి కొత్త డ్రామా

విశాలాంధ్ర -రాజంపేట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో వేలాదిగా టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి గద్దెనిక్కి ఐదేళు కాలక్షేపం చేసి ఒక పోస్ట్ కూడా భర్తీ చేయలేదని -రాజంపేట మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మంచాల కోటయ్య నాయుడు, మాజీ అధ్యక్షుడు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు ఆరోపించారు. శనివారం స్థానిక పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ కాదు..దగా డీఎస్సీ అంటూ కేవలం ఓటమి భయంతోనే ఇప్పటికిప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని గన్నే సుబ్బ నరసయ్య నాయుడు తెలిపారు.అగమ్యగోచరంగా తయారైన రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో నడపాలంటే నారా చంద్రబాబునాయుడు గారితోనే సాధ్యమని,రానున్న ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపు ఉంటారని మాజీ అధ్యక్షుడు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా జగన్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులు కోసమే న్యాయవ్యవస్థలను ఎరగా ఉపయోగించడంపై తీవ్రంగా ఇరువురు నాయకులు మండిపడ్డారు. యువత మద్యం గంజాయి వంటి వ్యసనాలకు బానిసలు చేస్తూ రాష్ట్ర యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం ప్రజలు గమనించాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి యువత కు ఉద్యగావకాశాలు కల్పించారని, ఇప్పుడు జగన్ అప్పులు చేసి ప్రజలపై భారం మోపుతున్నారని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, యువ నాయకులు పరుశురాం నాయుడు,నాగేంద్ర తులసి, కొమ్మివారిపల్లె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె ఎంపీడీవోగా అమర్నాథ్

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల ఎంపీడీవో గా అమర్నాథ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానం నిర్వహించారు గత ఎంపీడీవో రామచంద్ర ఎన్నికల బదిలీల సందర్భంగా కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతి జిల్లా ఎర్రవారిపాలెంలో పనిచేస్తున్న అమర్నాథ్ బదిలీపై సుండుపల్లెకు నియమితులయారు. దీంతో ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సురేష్ బాబు, సూపర్డెంట్ రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శులు సురేష్ బాబు, శ్రీనాథ్ రెడ్డి,రామ్మోహన్, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: తొండూరు మండల తహశీల్దార్ బాలనరసింహులుకు శనివారం ఘన సన్మానం లభించింది. ఆ మేరకు బదిలీపై వెళ్తున్న బాల నరసింహులును డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ రెవెన్యూ తదితర అంశాలపై చక్కటి పేరు సంపాదించుకున్న బాలనరసింహులు ప్రజల మన్నలను పొందారన్నారు. విధి నిర్వహణలో చక్కటి విధానాలను అందించి దూరమవుతున్నందుకు ఎంతో బాధగా ఉందన్నారు. ముఖ్యంగా క్రమశిక్షణతో ఒత్తిడి జయించడం ఎలా అన్న విధానాన్ని ఆయన నేర్పించిన తీరు మరువలేమన్నారు. ఎన్నికల అనంతరం ఆయన తిరిగి తొండూరు మండల తహశీల్దార్‌గా రావాలని తాము కోరుకుంటున్నట్లు కిశోర్ వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ప్రొద్దుటూరు వెంకటరమణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్రంలో మళ్లీ వైసీపీ ప్రభుత్వమేనని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి స్పష్టంచేశారు. పట్టణ పరిధిలోని బొగ్గుడుపల్లి, బసిరెడ్డిపల్లి గ్రామాలల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాలల్లో విస్త్రతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు విజయవంతంకావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్‌గాలి బలంగా వీస్తోందన్నారు. మళ్లీ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కావున జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే వాటిని తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు.

విశ్రాంతప్రొఫెసర్ భాగ్యవతి మృతికి జవివి సంతాపం

విశాలాంధ్ర-మదనపల్లి : విశ్రాంత ప్రొఫెసర్ భాగ్యవతి మృతి కి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ యంయల్ సి డాక్టర్ గేయానంద్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి లోని విశ్రాంత ప్రొఫెసర్ వెంకటరెడ్డి సతీమణిభాగ్యవతి, ఒక సామాజిక కార్యకర్తగా, అక్షరాస్యతా ఉద్యమనేతగా, ప్రజాసైన్స్ ఉద్యమ నేతగా ఒక నిండు జీవితం గడిపారని, ఆమె మరణం తో ఒక లోటు ఏర్పడిందని ఆయన అన్నారు. శుక్రవారం మదన పల్లెలో స్వల్ప అస్వస్థత తో మరణించిన డాక్టర్ భాగ్యవతిభౌతికకాయాన్ని,సందర్శించి, నివాళులర్పించారు. డాక్టర్ భాగ్యవతి, అనంతపురం కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో, వయోజన విద్యాధిపతిగా పనిచేసి,ఉద్యోగ విరమణ తర్వాత, మదనపల్లెకు తిరిగి వచ్చారు. తన జీవిత భాగస్వామి,జన విజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు,అయిన ప్రొఫెసర్ వెంకట్ రెడ్డితో పాటు మదనపల్లి చుట్టుపక్కల గ్రామాలలో అనేక సామాజిక సంస్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ భావాల ప్రచారం కోసం తమ సమయాన్ని వెచ్చించేవారు.కులమతాల తారతమ్యాలు వద్దని, సమానత్వం కోసం కృషి చేశారు. రాష్ట్రస్థాయిలో దళితులపై వివక్ష ను నిరసిస్తూ జరిగే ఉద్యమాలలో పాల్గొన్నారు. హేతువాద, సంస్కరణ భావాల ప్రచారంకోసం జీవితాంతం భాగ్యవతి నిలబడ్డారు. తమ బిడ్డలందరికీ కులాంతర, మతాంతర వివాహాలను చేశారు. ప్రఖ్యాత హేతువాది బాబు గోగినేని వీరికి అల్లుడు. 2004 సమయంలో అనంతపురం జన విజ్ఞాన వేదిక అధ్యక్షులుగా, భాగ్యవతి పనిచేశారు. వారి కుటుంబానికి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ,గేయానంద్ నివాళి అర్పించారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుండి ప్రముఖులు,మదనపల్లి వచ్చి, నివాళులు అర్పించారు.

మిట్స్‌లో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ వర్క్ షాప్

విశాలాంధ్ర- మదన పల్లె : మదనపల్లి సమీపం లో గల మద నపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదన పల్లె కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము వారు ఆటోమాటివ్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ అండ్ టూల్స్ పై వర్క్ షాప్ ను విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థి గౌతమ్ నాయుడు, గణేష్ మరియు గోవర్ధన్ లు పాల్గొన్నారు. కార్యక్రమం లో ముందుగా స్మార్ట్ బైట్ టెక్నాలజీ బెంగళూరు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గౌతమ్ నాయుడు మాట్లాడుతూ ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రక్రియ సంక్లిష్టమైనది మరియు సమయం తీసుకుంటుంది అని, అందుకే సరైన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సాధనాలను ఉపయోగించడం మరియు ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోసం ఉత్తమ పద్ధతులను అనుసరించడం చాలా ముఖ్యం అని అన్నారు. విద్యార్థులు అలా చేయడం ద్వారా సురక్షితమైన, విశ్వసనీయమైన మరియు ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్‌ను నిర్ధారించగలరు అని, వీరి పై అవగహన పెంచుకోవాలని అన్నారు. ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్ సాంప్రదాయకంగా సి ,మరియు సి ౦౦. లో అభివృద్ధి చేయబడింది, ఎందుకంటే ఈ భాషలు వనరుల నిర్బంధిత ఎంబెడెడ్ సిస్టమ్‌లకు చాలా అనుకూలంగా ఉంటాయి. అయినప్పటికీ, ఈ భాషలు మెమరీ భద్రత మరియు డేటా రేస్ పరిస్థితులకు సంబంధించిన సమస్యలకు ఎక్కువగా గురవుతాయి అని అన్నారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు దగా డిఎస్సి

డిఎస్సి పేరుతో మరో మోసానికితెర తీసిన జగన్ రెడ్డి.
రాబోయేఎన్నికల వేళ జగన్ రెడ్డి కొత్తడ్రామా.
తెలుగుదేశం పార్టీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు :రాబోయే ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగులకు మరోసారి మోసం చెయ్యడానికి జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జగన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు.ప్రతి సంవత్సరం జనవరి1న జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లుగా చేసిందేమీ లేదన్నారు.కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో 50,వేల892ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించిందని, జగన్ రెడ్డి కేవలం 6,వేల100 పోస్టులు నోటిఫికేషన్లు ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమేనని దుయ్యబట్టారు.నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా బొత్సా సత్య నారాయణ కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లగక్కుతున్నారని అన్నారు.2019ఎన్నికల ఇచ్చిన హామీల్లో ఏటా డిఎస్సి జాబ్ క్యాలండర్2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయని ప్రశ్నించారు.ఏరు దాటే వరకు ఓడ మల్లన్న ఏరు దాటితే బోడి మల్లన్న అన్న చెందంగా ఉందని అన్నారు. అమాంతమైన ధరలుపెంచి కల్తీ మద్యం అమ్మకాలతో రోజు వారి కార్మికుల జీవితాలు సర్వనాశనం చేస్తున్న జగన్ రెడ్డికు ప్రజలు క్షమించరని అన్నారు. నిరుద్యో గులకు ఉద్యోగం, ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి చేతగాని తనంతో రాష్ట్రవ్యాప్తంగా1745 మంది యువత బలవన్మరణానికి పాల్పడ్డారని,రాష్ట్రంలో ఉన్న యువత గంజాయి,కల్తీ మద్యం తాగి సైకోలుగా తయారౌతామన్నభయంతో ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళుతున్నారని అన్నారు.

టీడీపీని ఓడించండి..ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు:పేదల సంక్షేమంపై దాడి చేసే టిడిపిని ఓడించాలని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి వైసీపీ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఆయన వివిఎస్ఆర్ కళ్యాణమండపంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో, రాష్టలలో ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే 2019లో రాష్ట్ర ప్రజలు వైసీపీకి అధికార పీఠం ఇచ్చినప్పటినుంచి ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చారని కొనియాడారు. రానున్న ఎన్నికలలో టిడిపి జిమ్మిక్కులు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని రాష్ట్ర ప్రజలు సంక్షేమం, పరిపాలన, అభివృద్ధి చేస్తున్న వైసిపి వైపే ఉన్నారని ఇది గుర్తుపెట్టుకుని ప్రతి ఇంటికి వైసిపి కార్యకర్తలు నేతలు,శ్రేణులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయాలన్న ఆకాంక్షతో ప్రతి ఒక్కరు కష్టపడి ఇష్టపడి ప్రచారాలను విస్తృతంచేయాలని కోరారు. రాష్ట్రంలో అవినీతి మచ్చలేని ఈ ఐదేళ్ల పరిపాలనలోపేదల నాయకుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిలిచారని పేర్కొన్నారు. పీలేరులో ప్రతి వార్డు లోనూ ప్రజలతో మమేకమై తిరుగుతూ రానున్న ఎన్నికలలో వైసీపీని గెలిపించాలని హితవు పలికారు.ఇదే జోష్‌తో మరో మారు పీలేరు నియోజకవర్గంలో వైసిపి సత్తా చాటాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, వైసీపీ నాయకులు జీవీ. రాకేష్ రెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి, జడ్పీటీసీ ఏ టీ. రత్న శేఖర రెడ్డి, సర్పంచ్ జినత్ షఫీ, ఎంపీపి ఆర్ ఓ. ఉదయ్ కుమార్, హ్యూమయున్, మహిత ఆనంద్, ఎన్ వి. చలపతి పాల్గొన్నారు

ఆదరించండి అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర-రామసముద్రం :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి తనను గెలిపించాలని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ అభ్యర్థించారు తనను ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే మదనపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు శనివారం చెంబకూరు మూడు రోడ్లు కూడలిలో మదనపల్లె మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ లకు వైకాపా శ్రేణులు స్వాగతం పలికారు అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని కురడ మలై లోని వినాయక ఆలయంలో వినాయకునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు కురిజల పంచాయతీ బరిడేపల్లిలో ఎన్నికలప్రచారం ప్రారంభించారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ ఎమ్మెల్యే లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందించారని కొనియాడారు స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనను గుర్తుకు వచ్చేలా పథకాలను అందించిన ఘనత ఒక జగన్ మోహన్ రెడ్డికేదక్కుతుందని కొనియాడారు కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి జడ్పిటిసి రామచంద్రారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి దొడ్డిపల్లి ఆనంద బాలాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఉమెన్స్ వాలీబాల్ క్రీడలో కలికిరి 2 సచివాలయం విజయం

విశాలాంధ్ర -కలికిరి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర నియోజక వంస్థాయి ఆటల పోటీలు నిర్వహించారు వీటిలో కలికిరి సచివాలయం 2 జరిగిన ఉమెన్స్ వాలీబాల్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు కలికిరి మండల ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ బహుమతులు ప్రధానం చేశారు. వాలీబాల్ ఉమెన్స్ క్రీడా పోటీలకు కెప్టెన్ గా షబీనా , వైస్ కెప్టెన్ గా పిడి శంషాద్ లు వ్యవహరించారు, కోచ్ ఖలీద్ కలికిరి సచివాలయం 2కి చక్కగా కోచింగ్ ఇచ్చారు . ప్రజాప్రతినిధులు అధికారులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ అధికారులు , మైనారిటీ యువ నాయకులు వేంపల్లి బావాజీ, 2 సచివాల సెక్రటరీ విజయేంద్ర గెలుపొందిన టీం సభ్యులు పాల్గొన్నారు.

కలికిరి సీఐగా మోహన్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కలికిరి: నూతన ఇన్స్పెక్టర్ గా అర్ మోహన్ శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతపురం వి ఆర్ నుంచి బదిలీపై కలికిరి మండలం సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్ర మాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలో శాంతిభద్రతలపై నిఘా తెలిపారు.

ఎన్‌జిఆర్ కళాశాల పై చట్టరీత్యా చర్యలు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి పట్టణంలో ఉన్న ఎన్ జి ఆర్ ఒకేషనల్ కళాశాల యాజమన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ ఈ ఒకేషనల్ కళాశాలలో సురేష్ అనే విద్యార్థి. ఈ టీ గ్రూప్ చదువుతున్న విద్యార్థిని ఫీజు విషయంలో కళాశాల యాజమాన్యం వేధింపులకు గురి చేస్తున్నారు .ఆ విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కళాశాలలో చేర్పించేటప్పుడు యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అందించే అమ్మవడి పథకం డబ్బులు చెల్లిస్తామని చెప్పడం జరిగింది. అతని తండ్రి చెప్పులు కుట్టుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నామని నాకు రెండు రోజులు గడువు అడిగితే ఆ కళాశాల యాజమాన్యం అతనిని అవమానించి కళాశాల నుంచి వెలివేయడం జరిగింది.అలాగే విద్యార్థి సురేష్ కి న్యాయం చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏ ఐ ఎస్ ఎఫ్ మాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు, ఉపాధ్యక్షులు వినయ్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థి దశ నుండే నాణ్యత ప్రమాణాలు

విశాలాంధ్ర-పీలేరు:బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (భారతీయ ప్రమాణాల సంస్థ) విజయవాడ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక పివిసి హై స్కూల్ లో స్టాండర్డ్స్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కొనుగోలు చేసే ప్రతి వస్తువు, ఆహార పదార్థాలు మొదలైన వాటిని ఎలా ఎంపిక చేసుకోవాలి వాటిలో ఉన్న నాణ్యత, ప్రమాణాల గురించి తెలుసుకోవడానికి ఈ క్లబ్ ఉపయోగపడుతుందని హెచ్ఎం కె.సావిత్రి అన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులకు భారత ఆర్థిక వ్యవస్థలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రాముఖ్యత గురించి వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. ప్రథమ బహుమతి జ్యోతిరాధిత్య రాయ రూ.1000, ద్వితీయ బహుమతి వరుణ్ సందేశ్ రూ.750, తృతీయ బహుమతి రాజు రూ.500, ప్రోత్సాహక బహుమతులు డమరేష్, చెన్నకేశవ, చంద్రహస్ ఒక్కొక్కరికి రూ.250 చొప్పున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ మెంటర్ రవీంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు రమణప్ప, వసుమతి, కల్పలత, నాగరాజ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హనుమాన్ చాలీసా ప్రవచనాలు

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శనివారం నిర్వహించిన హనుమాన్ చాలీస్ ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శనివారం పురస్కరించుకుని హిందూ ధార్మిక సేవా సమితి వ్యవస్థాపకులు బాల బ్రహ్మానం స్వామీజీ ఆధ్వర్యంలో ఈ ప్రవచనాలు ఏర్పాటు చేశారు. శనివారం కావడంతో విశేష సంఖ్యలో హాజరైన భక్తులు కూడా ప్రవచనాలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన బాలబ్రహ్మానంద స్వామీజీకి ఈవో ముకుందరెడ్డి, చైర్మన్ కావలి కృష్ణతేజజలు ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధాన,ఉప అర్చకులు కేసవి, రాజాస్వామిలు ఆలయ మర్యాదలతో స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

వేంపల్లె మండల తహశీల్దార్‌గా వెంకటేశ్ నాయక్

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండల తహశీల్దార్‌గా వెంకటేశ్‌నాయక్ నిమమితులయ్యారు. ఎన్నికల నోటిఫికేషన్ బదిలీలల్లో భాగంగా ఆయన కర్నూలు జిల్లా దేవరకొండ తహశీల్దార్ కార్యాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూపరమైన విషయాలల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజల అర్జీలకు స్పందించి వాటికి చక్కటి పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహిస్తూ మండల అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహాయ సహకరాలను అందిస్తామని చెప్పారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం:టిడిపి

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని టిడిపి నాయకులు నార్జాల హేమరాజ్,బత్తిన ఆనంద్ యాదవ్, గౌనూతల ప్రభాకర్, పొన్నురంగన్ గౌడ్ తదితరులు పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు, నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అద్వర్యంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు న్యూ కృష్ణానగర్ లో ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారంటీ బాబు ష్యూరిటి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి గెలుపు చారిత్రాత్మకం కావాలన్నారు. ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. టిడిపి నాయకులకు స్థానిక ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. టిడిపి కార్యకర్తలు కొమరాల రాజశేఖర్,యామల ఉదయ్,జి.మణి తదితరులు పాల్గొన్నారు.

మామిడి పూత, పిందె సస్యరక్షణపై శిక్షణ

విశాలాంధ్ర-గాలివీడు: మామిడి పూత,పిందె దశలో రైతులు చేపట్టాల్సిన చర్యలపై శిక్షణ నిర్వహించినట్లు ఉద్యాన వనశాఖ అధికారిణి టి.నాగమణి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నూలివీడు, సీసీపల్లెల్లో సస్యరక్షణ చర్యలపై మామిడి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెల్లపూత దశలో ఎలాంటి రసాయన మందులు పిచికారీ చేయకూడదన్నారు. పిందె బఠాణి గింజంత సైజులో ఉన్నప్పుడు ఆశించే తేనె మంచు పురుగు, బూడిద తెగులు, పక్షి కన్ను తెగులు, పిందె రాలడం నివారణకు బుప్రోఫెజిన్ మరియు ఎసిఫెట్ 1.గ్రా.లీటర్ నీటికి మరియు సాప్ 2 గ్రా.నీటికి ,ప్లానోఫిక్స్ 0.25 మీ.లీ నీటికి పిచికారీ చెయ్యలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు, రైతు భరోసా కేంద్ర సహాయకులు రాణా ప్రతాప్,మారుతి,రైతులు పాల్గొన్నారు.

భూ పోరాటానికి సిద్ధం కావాలి

విశాలాంధ్ర-గోపవరం : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గోపవరం మండలంలో భూ పోరాటానికి సిద్ధం కావాలని గోపవరం ప్రజలందరికీ తెలుపుతున్నట్లు సీపీఐ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు గోపవరం మండల కార్యదర్శి ఖాదర్ భాషా, తిరుపాల్, వెంకటేష్, పెంచలయ్య, నాగవేణి, వెంకటమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు అడ్డాగా కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

మూడేళ్లగా జరిగిన రిజిస్ట్రేషన్ లపై విచారించాలి:సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో మూడేళ్ల నుండి జరిగిన రిజిస్ట్రేషన్ లపై విచారించి అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దుచేసి అక్రమాలకు పాల్పడిన సంబంధీకులపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ కడప నగర కార్యదర్శి యన్. వెంకటశివ డిమాండ్ చేశారు. నకిలీ డాక్యుమెంట్లు, అక్రమ రిజిస్ట్రేషన్ల పై శనివారం వెంకట శివ ఒక ప్రకటన విడుదల చేశారు. కడప నగర శివారు పరిధిలో గల వివిధ ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలు విలువ చేసే అనేక ప్రభుత్వ భూములు అక్రమార్కులకు రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు అడ్డగోలుగా అయ్యాయన్నారు. ప్రభుత్వ, వాగు వంక, పోరంబోకు, డికెటి, ఈనాం, వక్ఫ్ బోర్డు తదితర స్థలాలను అధికార పార్టీ నేతల కనుసన్నల్లో గతంలో పనిచేసి సస్పెండ్ అయిన సబ్ రిజిస్ట్రార్ శ్యామల,తదితరులు యదేచ్ఛగా అక్రమ పద్ధతుల్లో రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వరుసగా వెలుగులోకి వస్తున్న అడ్డగోలు వ్యవహారాలనును దృష్టిలో పెట్టుకొని సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించాలన్నారు. అక్రమ పద్ధతుల్లో కాజేసిన ప్రభుత్వ భూముల సర్వే నెంబర్ల రిజిస్ట్రేషన్‌లపై, గత మూడేళు ్లగా రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్లపై ఖాతాల వారిగా నిష్పక్షపాతంగా విచారించి తగు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లకు వెనుక, ముందు ఉన్న సంబంధిత అక్రమార్కులందరిపై కఠిన చర్యలు చేపట్టాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని పేర్కొన్నారు.

అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లక్కిరెడ్డిపల్లి మండల కార్యవర్గ సమావేశం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందుజరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశంలో అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా బు వ్యతిరేకిస్తున్నది ఎన్నో సంవత్సరాలుగా పోరాడి అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయడం జరిగినదిదివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు అప్రెంటిస్షిప్ చేసిన వారికిరెండు నోషనల్ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వడం జరిగింది.కావున రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని యధావిధిగా అప్రెంటిస్ట్ లేకుండా నూతన డిఎస్సీ ని ప్రకటించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. జిల్లా మీడియా ఇన్చార్జ్ కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏర్పడి 30 సంవత్సరాల పూర్తయిందని అనేక పోరాటాల ద్వారా ఈనాడు జాతీయభావాలతో ఉపాధ్యాయులు స్ఫూర్తి నింపేందుకు పని చేస్తుందని అన్నారు. ఈనాటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని అలాంటి ఉపాధ్యాయులలో ఉన్నతమైన భావాలను పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లక్కిరెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మనోహర్, శ్రీనివాసులు జిల్లా సేవా ప్రముఖ మల్లయ్య మండల ఉపాధ్యక్షులు సాయి చరణ్ యాదవ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఎస్సీ పేరిట జగన్ కొత్త డ్రామా: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్నికల వేళ డిఎస్సీ పేరిట ముఖ్యమంత్రి జగన్ కొత్త డ్రామాకు తెరలేపారని సింహాద్రిపురం మండల కన్వీనరు మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి గడ్డం అమర్ లు విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో నిరుద్యోగులను మోసం చేయడానికి జగన్ మెగా డిఎస్సీ నిర్వహిస్తామని చెప్పుకొస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50892 పోస్టులు ఖాళీగా ఉంటే అందులో 6100 పోస్టును డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని నోటిఫికేషన్ విడుదల చేయడం నిరుద్యోగులను వంచించడమేనన్నారు. నిరుద్యోగులను వంచించడానికి జగన్ సరికొత్త రాగం ప్రారంభించారన్నారు. ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ కేలండరును విడుదల చేస్తామని ఎన్నికల ముందు జగన్ వివిధ సందర్భాల్లో హామీనిచ్చారన్నారు. దాదాపు ఐదేళ్లు పూర్తికావస్తున్నా ఇంత వరకు జాబ్‌కేలండరు ఆచూకీలేదన్నారు. కేంద్రం రాష్ట్రంలో సుమారు 50892 ఖాళీ పోస్టులను గుర్తించిందన్నారు. జగన్ మాత్రం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తానడం సిగ్గుచేటన్నారు. జగన్ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో 20శాతం నిరుద్యోగ సమస్య ఉందన్నారు.యువతను నమ్మించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. అలాగ కల్తీ మద్యం విక్రయాలతో మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చడంతో నిరుద్యోగులందరూ బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. విద్యార్థులతో కూడా జగన్ చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కొద్ది రోజులు ఓపిక పడితే రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తుందని అప్పుడు అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

క్రీడలలో జూనియర్ కళాశాల బాలికల ప్రభంజనం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా రాయచోటి లో 31 జనవరి 2024 నుండి 2 ఫిబ్రవరి 2024 వరకు మూడు రోజుల పాటు జిల్లా స్థాయిలో హెురాహెూరీగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఆడుదాం ఆంధ్ర కబడ్డీ బాలికల విభాగం పోటీలలో రైల్వేకోడూరు ఎస్ వి జూనియర్ కళాశాల బాలికలు రెండవ స్థానం సాధించి ప్రభంజనం సృష్టించారు.ప్రిన్సిపాల్ ఎస్ఎన్ శ్రీనివాసులు, డైరెక్టర్ ఎస్ వసుంధర, పిఇటి డి.పుల్లారావు, మరియు అధ్యాపక బృందం తదితరులు కలసి విజేతలైన బాలికల కు, తల్లిదండ్రులకు అబినందనలు తెలిపారు.

బావిలో పడి మహిళ మృతి

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గొట్టివీడు గ్రామం ఎర్రయ్య గారి పల్లెకు చెందిన ఎస్. రామలక్ష్మమ్మ(23) బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే ఎస్. రామాంజులు భార్య రామలక్ష్మమ్మ దంపతుల కుమారుడు ఈమధ్య కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు.ఇదే విషయమై మనస్తాపం చెందిన మృతురాలు రామలక్ష్మమ్మ కుమారుడు దూరమయ్యాడన్న బెంగతో బావిలో దూకి తనువు చాలించింది. ఈసంఘటనపై ఎస్సై వెంకట ప్రసాద్ కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దాసరివాండ్ల పల్లిలో బోరు ప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయితీ దాసరివాండ్ల పల్లె శనివారం లో మంచి నీటి స్కీమ్ బోరు కుళాయిలు సర్పంచ్ దీప్తి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ,మాజీ సర్పంచ్ దాసరి నాగిరెడ్డి,వైస్ ఎంపిపి2 గాలి శ్రీనివాసులు,ఉప సర్పంచ్ అంజలి , ,గ్రామ వైకాపా నాయకులు దాసరి మధు సూదన్ రెడ్డి, కొమ్మద్ధి వేంకటాద్రి, బ్రహ్మానంద రెడ్డి, స్థానికులు శ్రీరాములు, రెడ్డెప్ప,రవి ,వార్డు మెంబర్లు , తదితర గ్రామ వైసిపి నాయకుల సమక్షంలో ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీప్తి, వైసిపి నాయకులు మాట్లాడుతూ త్రాగునీటి తో మహిళలు ఇబ్బందులు గురికాకుండా,వేసవి కాలంలో పశువులకు ఇంటిదగ్గర మంచినీటి కొరత రాకుండా, గృహ నిర్మాణాలను చేసుకోవడానికి వీలుగా ప్రతి వీధికి కుళాయి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో అన్ని కాలనీల్లో విద్యుత్ వీది లైట్లు మరమ్మతులు పనులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రేపన సుధాకర్‌కు డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని మాధురి పాఠశాల కరస్పాండెంట్ రేపన సుధాకర్‌కు డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డును శనివారం పాండిచ్చేరిలోని హోటల్ సెన్నాగ్ లో జరిగిన దక్షిణ భారత దేశంలో క్రిస్టియన్ యూనివర్సిటీ ఫర్ ఫారెన్ స్టడీస్ ద్వారా ఈ అరుదైన అవార్డును ఇవ్వడం జరిగిందని ప్రయివేట్ మాధురి పాఠశాల యజమానితెలిపారు. సామాజిక రంగ అభివృద్ధికి గొప్ప సహకారం మరియు నాయకత్వ లక్షణాలు ఆధారంగా విద్యారంగంలో అద్భుతమైన సేవలు అందించడం వల్ల ఈ అవార్డు ఇవ్వడం జరిగినది.ఒక ప్రకటనలో తెలిపారు ఈ అవార్డు దక్కినందుకు పాఠశాల సిబ్బంది తోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆచార్య మూల మల్లికార్జునరెడ్డికి

నంది అవార్డు రావడం గర్వకారణం

ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఖాజీపేట మండలం, తుడుమలదిన్నె గ్రామంకు చెంది కడప నగరంలో కాపురం ఉంటున్న కవి, రచయిత, నాటక కర్త, నటుడు, యోగి వేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు, నా బాల్య మిత్రుడు సకల కళా వల్లభుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకం గా నిర్వహించే నంది నాటక పోటీల్లో మూల మల్లికార్జున రెడ్డి రచించిన నాటక వికాసం అనే గ్రంధానికి ఉత్తమ గ్రంధ పురస్కారం నంది అవార్డు ఇటీవల రావడం వైస్సార్ జిల్లా కే గర్వ కారణమని ఇటువంటి వ్యక్తి మా మండల వాసి కావడం గర్వకారణం, సంతోష దాయకం అని ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి కొనియాడారు. కడప నగరం లోని మానస ఇన్ హోటల్ లో శనివారం రెడ్యం పట్టు శాలువా కప్పి, పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ..నంది అవార్డు తో పాటు లలిత కలాభి రామ పించము వారు ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమం లో ఉత్తమ నాటక కర్తగా మరో ఆత్మీయ పురస్కారం అందుకోవడం అత్యంత ఆనంద దాయకమన్నారు. జిల్లాలో కళా రంగానికి మూల మల్లికార్జున రెడ్డి సేవలు మరువలేనివని కీర్తిస్తూ..ఇలాంటి వ్యక్తి నా బాల్య మిత్రుడు కావడం సంతోష దాయకం, ఆనంద దాయకం అని రెడ్యం పేర్కొన్నారు.

రానున్న ఎన్నికల్లో జగన్‌కు పరాభవం తప్పదు

రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెబుతారని జగన్ కు పరాభవం తప్పదని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పేర్కొన్నారు.రాజంపేట జనసేన ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లి జనసేన వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో శనివారం సుండుపల్లె టౌన్లో 142వ రోజు పవనన్న ప్రజాబాట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో నియంతృత్వ పాలన సాగిస్తున్న జగన్ కు వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు.జనసేన పార్టీ విధి విధానాలను తెలియజేస్తూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.జనసేన-టిడిపి కూటమితో విజయం సాధిస్తేనే రాష్ట్ర ప్రజల అందరికీ ప్రయోజనం కలుగుతుందని గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. జగన్ మాయమాటలు నమ్మవద్దని ప్రజల సంక్షేమార్థం కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, చౌడయ్య, కిషోర్,చంగల్ రాయుడు, చరణ్, జనసేన వీర మహిళలు సుగుణమ్మ,లక్ష్మమ్మ, శిరీష,మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం: అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: మహిళా సాధికారతే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పునరుద్ఘాటించారు. చక్రాయపేట మండలంలో శనివారం నాల్గో విడత వైఎస్సార్ ఆసరా పథకానికి సంబంధించిన చెక్కులను ఆయన మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా డ్వాక్రా మహిళలకు ఎంతో చేయూతనందిస్తోందన్నారు. 2019 ఎన్నికలకు ముందు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మహిళలు సంతోషంగా ఉండాలని వైఎస్సార్ ఆసరా పథకాన్ని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన మహిళలు లబ్దిపొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల కంటే మరెన్నో ఇవ్వని హామీలను కూడా ముఖ్యమంత్రి జగన్ నెరవేర్చారని కొనియాడారు. జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నవరత్నాల పథకాలను చూసి మహిళలందరూ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకుపోయిందన్నారు. ప్రజల ఆకాంక్ష తప్పని సరిగా నెరవేరుతుందని ఆయన ఆశించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ, జగనన్న పాల వెల్లువ, మహిళా డైరీలకు సంబంధించిన భవన సముదాయాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగనన్న ప్రభుత్వం లో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా 37/2 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సమ్మెట వాణి, డివిజన్ ఇంచార్జీ సమ్మెట బసవరాజు ఆధ్వర్యంలో అగాడి వీధి సచివాలయం పరిధిలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. తొలుత అగాడి వీధి నాలుగు రోడ్ల కూడలి వద్ద నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 37 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సమ్మెట వాణి, డివిజన్ ఇంచార్జీ సమ్మెట బసవరాజు మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య, వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, ఇతర కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయ కులు ఎస్. బి. అహమ్మద్ బాషా,నారపురెడ్డి సుబ్బారెడ్డి, జయచంద్రా రెడ్డి, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అబ్దుల్ రౌఫ్, బీహెచ్ రహీం, ఎల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, అల్లబక్ష్, రమేష్ రెడ్డి, రిజ్వాన్, మహిళా నాయకులు టివి సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మరియులు, నసీమ సుల్తానా,మౌలాని,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యుత్తమ స్టూడెంట్ చాప్టర్ అవార్డ్ అందుకున్న కందుల చంద్ర ఓబుల్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్, అల్ట్రాటెక్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఐసీఐ-అల్ట్రాటెక్ అవార్డ్స్ 2023 ను కేఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కు ప్రతిష్టాత్మక ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్ బెస్ట్ స్టూడెంట్స్ చాప్టర్ అవార్డు లభించిందని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. శనివారం ఈ అవార్డును కె.ఎస్.ఆర్.ఎం ఇంజినీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి విజయవాడలో పివిపి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శివాజీబాబు, ఐసిఐ ఎపి చాప్టర్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీష్ వెంగల చేతుల మీదుగా అందుకున్నారు.

విద్యాసాగర్ ఆసుపత్రిలో రోబోటిక్ టెక్నాలజీ వైద్యం

డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాయలసీమ లో ప్రప్రథమంగా అత్యాధునిక ప్రపంచస్థాయి 'రోబోటిక్ టెక్నాలజీ' ని మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సల కొరకు విద్యాసాగర్ హాస్పిటల్‌లో ప్రారంభించామని డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆస్పత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా కి చెందిన స్మిత్ అండ్ నెఫ్యూ కంపెనీ కి చెందిన సి ఓ ఆర్ ఐ రోబోటిక్ సిస్టం ని కొన్ని రోజులుగా ఉపయోగించి సంతృప్తికరమైన సత్ఫలితాలను చూసామని పేర్కొన్నారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా మోకీలు శస్త్రచికిత్స చేయించుకున్న వారు తమ సంతృప్తిని, సంతోషాన్ని పాత్రికేయ మిత్రులతో పంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ సి ఓ ఆర్ ఐ రోబోటిక్ ద్వారా మోకాలు మార్పిడి (టోటల్ నీ రీప్లేస్మెంట్), పాక్షిక మోకాలు మార్పిడి (పార్షియల్ నీ రీప్లేస్మెంట్), తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స (టోటల్ హిప్ రీప్లేస్మెంట్), రివిషన్ నీ రీప్లేస్మెంట్ లు సి.టి రేడియేషన్ అవసరం లేకుండా 'రియల్ ఇంటలిజెన్స్ హ్యాండ్ హెల్డ్ రోబోటిక్ ఆర్మ్ ' ఉపయోగించి శస్త్రచికిత్సలు చేయగలమని వివరించారు. వైద్యుడి శస్త్రచికిత్స నైపుణ్యం తోపాటు అత్యాధునిక కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలను వాడడం లో ఎప్పుడు ముందుంటామని తెలిపారు. 3 - 4 సంవత్సరాలు దేశ, విదేశాలలో రోబోటిక్ టెక్నాలజీ పై గడించిన విశేష అనుభవం, రోబోటిక్ టెక్నాలజీ ని డిజైన్ చేసిన బృందం తో చర్చల తర్వాత ఈ టెక్నాలజీ ని తీసుకువచ్చామని పేర్కొన్నారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా పేషెంట్ మోకాలు, ఎముకల 3డి ఇమేజ్ ని శస్త్రచికిత్స లో భాగంగా తీసుకోవడం ద్వారా అరిగిన శాతాన్ని, ప్రాంతాన్ని సూక్ష్మ స్థాయిలో గుర్తించి,అవసరమైన మేరకే తక్కువ కోత ద్వారా తక్కువ బోన్ లాస్, తక్కువ టిష్యూ లాస్ తో సక్రమమైన ఇంప్లాంట్ అమరికతో మోకాలుకు అధిక స్థిరత్వాన్ని చేకూర్చవచ్చని తెలిపారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా 100 శాతం ఖచ్చితత్వం, త్వరితగతిన రికవరీ, తక్కువ నొప్పి, దీర్ఘకాలిక మన్నిక, తక్కువ బోన్ లాస్, తక్కువ టిష్యూ లాస్, సాధారణ మోకాలు అనే భావన, సునాయాసమైన మోకాలు కదలికలు, సంతృప్తికరమైన సత్ఫలితాలు వంటి అనేక లాభాలను వివరించారు. విద్యాసాగర్ హాస్పిటల్ 15 సంవత్సరాలుగా కడప జిల్లా, పరిసర జిల్లా వాసులకు వేలాది మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. విద్యాసాగర్ హాస్పిటల్ లో నిష్ణాతులైన వైద్య బృందం 5,800 లకు పైగా మోకాలు మార్పిడి శస్త్రచికిత్సలు చేసిన అనుభవం, ఇంపోర్టెడ్ మోకీలు పరికరాలు, లామినార్ ఎయిర్ ఫ్లో థియేటర్స్ , అత్యాధునిక సదుపాయాలతో 50 పడకల ఆర్థోపెడిక్ హాస్పిటల్ దీనికి తోడు అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ ని జతపరచడం ద్వారా 100 శాతం మెరుగైన ఫలితాలను పొందగలరని వివరించారు. పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.